9-000 4?

Vol. II
No. 1

Thursday
11th April, 1957

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# Official Report

## PART II—Proceedings other than Questions and Answers

CONTENTS


| | PAGES |
|---|---|
| Members Sworn .. .. .. .. | 1–5 |
| Boat Tragedy in the Godavari at Bhadrachalam .. | 5–9 |


*Note*:—*at the commencement of the speech denotes confirmation not received in time from the member.

GOVERNMENT PRESS
HYDERABAD-DN
1957

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*(Part II–Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT

---

Tenth Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 11th April,* 1957

The House met at Half Past Two of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

### Questions and Answers

[ No Questions : Part I—not published ]

### Members Sworn

*Mr. Speaker* : I have to inform the House that all the 105 members elected in the recent elections from Telangana area to the Andhra Pradesh Legislative Assembly should take the prescribed oath or affirmation of allegiance to the Constitution of India, before taking their seats in the Andhra Pradesh State Legislative Assembly. For this purpose, I propose to ask the Secretary to call upon first the hon. Ministers, then ex-Ministers, ex-Deputy Ministers, Leaders of Parties, Lady Members and finally the other members in the order in which their names appear in the alphabetical list.

Members will be called upon one by one and as each member is called, he or she is requested to approach the Secretary's table for the purpose of taking the oath or affirmation. The printed form of oath or affirmation to be made and subscribed to each member in Telugu, Urdu, Hindi or English will be handed over to the member at the table.

The member will face the Speaker while taking the oath and then move up to the Chair to be greeted by the Speaker and then cross over behind the Speaker's Chair to the Secretary's table on the left to sign his or her name in the Roll of Members. Each member after taking the oath or affirmation and after subscribing his name in the Register kept for the purpose, will be entitled to take his seat as a member of the Andhra Pradesh State Legislative Assembly. I may state that, except for the hon. Ministers, no seats have been allotted and the hon. Members may, for the time being, occupy any available seat.

I may also request all the hon. Members to remain in their seats till such time as the last member takes his oath or affirmation and till other business also, if any, is transacted.

గత ఎన్నికలలో తెలంగాణా నుంచి ఎన్నుకొనబడినటువంటి 105 మంది సభ్యులు కూడా ఇప్పుడు దయచేశారు. భారత రాజ్యాంగ విధానానికి విధేయులుగా ఉంటామని దాని ప్రకారం నడచుకొంటామని వారందరూ యిప్పుడు ప్రమాణం తీసుకోవలసివుంటుంది. మొదట ఇపుడు మంత్రులుగా వున్నవారు తరువాత యిదివరకు మంత్రులుగాను, డెప్యుటీ మంత్రులుగాను ఉన్నవారు తరువాత సభ్యరాంధ్రుడు తరువాత అల్ఫాబెటికల్ లిస్టు (Alphabetical list) ప్రకారం సభ్యులంతా ఓత్ ( Oath ) తీసుకోవలెను. తెలుగులోను, ఉర్దూలోను, ఇంగ్లీషులోను, అచ్చువేయబడిన పత్రాలు వున్నాయి. వాటిలో మీ యిష్టమువచ్చిన దానినుంచి చదివి, నావద్దకు వచ్చి యిటు వెనుకనుంచి వెళ్ళి, సెక్రెటరిగారివద్ద దస్తకతుచేసి, మీ స్థలములో కూర్చొనవలసినదని నేను మిమ్ములనందరినీ కోరుతున్నాను. ప్రమాణ స్వీకారం అయిన తరువాత మరికొంత కార్యక్రమం ఉన్నది. అది అయ్యేవరకు తాము తమ స్థానాలలో కూర్చొనవలెనని మిమ్ములను కోరుచున్నాను.

Then the following members took the prescribed oath or affirmation

1. Sri K. V. Ranga Reddi (The Minister for Revenue)
2. ,, V. B. Raju (The Minister for Labour)
3. ,, M. Narsinga Rao (The Minister for Buildings and Highways. )
4. ,, J. V. Narasinga Rao (The Minister for Irrigation and Power).
5. ,, Gopalarao Ekbote (High Court).
6. ,, M. S. Rajalingam (Chillamcherla).
7. ,, Arige Ramaswamy (Vicarabad-Reserved).
8. Srimati A. Kamala Devi (Aler).
9. ,, K. Kanakaratnamma (Narsampet).
10. ,, Jayalakshmi Devamma (Alampur-Mahbubnagar Dist.)
11. ,, T. Lakshmikanthamma (Khammam-Reserved).

12. Srimati Masooma Begum (Pathergatti).
13. „ T. N. Sadalakshmi (Kamareddi).
14. „ Santabai (Kalvakurti-General).
15. „ Shahjehan Begum (Shadnagar).
16. „ Y. Seethakumari (Banswada).
17. „ Sumitra Devi (Jubilee Hills-Reserved).
18. Sri Mehdi Nawaz Jung Bahadur (Jubilee Hills-General).
19. „ K. Achuta Reddi (Kodangal).
20. „ Dr. Channa Reddi (Vicarabad-General).
21. „ Joganpalli Ananda Rao (Metpalli).
22. „ Anantha Reddy (Dommat).
23. „ T. Anjaiah (Armoor).
24. „ Antiah (Sangareddy-Reserved).
25. „ Apparao Shetkar (Narayankhed).
26. „ Amritlal Shukla (Sirsilla-General).
27. „ M. Baga Reddi (Zahirabad).
28. „ Bannappa (Makthal-General).
29. „ E. Basappa (Makthal-Reserved).
30. „ Chinnappa (Mahbubnagar).
31. „ Juvvadi Chokkarao (Karimnagar).
32. „ Polsani Chokkarao (Indurthi).
33. „ Dawar Hussain (Nizamabad).
34. „ Gopidi Ganga Reddi (Mudhole).
35. „ G. Gopala Reddi (Jangaon-General).
36. „ B. V. Gurumurthy (Secunderabad-cantonment).
37. „ D. Hanumantha Rao (Jagtial).
38. „ Tiruvarangam Hygrivachari (Dharmasagar).
39. „ Jagan Mohan Reddy (Pargi).
40. „ K. Janardhan Reddy (Nagarkarnool-General).
41. „ Kashi Ram (Asifabad-Reserved).
42. „ B. Keshava Reddy (Ghanpur).
43. „ K. Keshava Reddy (Parkal-General).
44. „ Kishtama Chary (Sangareddy-General).
45. „ Jalagam Kondalrao (Vemsoor).
46. „ Konda Lakshmand Bapuji (Chinna Kondur).
47. „ M. Lakshmaiah (Devarkonda).
48. „ G. Laxma Reddy (Myadaram).
49. „ Madhavarao (Jukal).
50. „ P. Mahendranath ((Nagarkarnool-Reserved).
51. „ Uppala Malsoor ((Suryapet-Reserved).
52. „ Manda Sailu (Parkal-Reserved).
53. „ Baswa Maniah (Andole).
54. „ Mir Ahmed Ali Khan (Malakpet).
55. „ Mirja Shukur Baig (Warangal).
56. „ Mohanareddy (Buggaram).
57. „ Murlidhar Reddy (Atmakur).

58. Sri Muthiam Reddy (Nirmal).
59. „ J. B. Mutyalarao (Gajwel-Reserved).
60. „ Dr. K. Naganna (Kalvakurti-Reserved).
61. „ Dodda Narasiah (Yellandu-Reserved).
62. „ Karalla Narsiah (Sirsilla-Reserved).
63. „ P. Narsinga Rao (Huzurabad-General).
64. „ Bheemareddy Narasimhareddy (Suryapet-General).
65. „ Reddigari Narasimha Reddy (Gajwel-General).
66. „ Goddampalli Narayana Reddy (Devarkonda).
67. „ G. Narayana Reddy (Asifabad-General).
68. „ Ravi Narayana Reddy (Bhongir).
69. „ Dodda Narsiah (Huzurnagar).
70. „ K. L. Narasimha Rao (Yellandu-General).
71. „ Padmanabha Reddy (Wanaparthy).
72. „ Namavarapu Peddanna (Khammam-General)
73. „ G. V. Pithamber Rao (Lakshattipet).
74. „ B. Rajaram (Sultanabad-Reserved).
75. „ Chennamneni Rajeshwar Rao (Choppadandi)
76. „ P. V. Rajeswara Rao (Siddipet)
77. „ S. Rajeswara Rao (Mulug)
78. „ Kodali Rajamallu (Sirpur-General)
79. „ Ramachander Rao (Sultanabad).
80. „ K. Ramachandra Reddy (Ramannapet).
81. „ N. Ramachandra Reddi (Dornakal).
82. „ Goka Ramalingam (Jangaon-Reserved).
83. „ V. Rama Rao (Shahabad-Reserved).
84. „ Gadipalli Ramulu (Huzurabad-Reserved).
85. „ Ranganath Rao (Adilabad).
86. „ Rangareddi (Balkonda).
87. „ K. Satyanarayana (Secunderabad-City).
88. „ B. Satyanarayana Rao (Madhira).
89. „ D. K. Sathya Reddy (Gadwal).
90. „ K. Seethiah Gupta (Mushirabad).
91. „ Shahabuddin Ahmed Khan (Yakutpura)
92. „ Sreenivasa Rao (Bodhan).
93. „ K. Sudersana Rao (Palvancha).
94. „ Vasudeo Krishnaji Naik (Sultan Bazar)
95. „ Gundam Veeriah (Narsapur)
96. „ G. Venkataswamy (Sirpur-Reserved)
97. „ Sakamuri Venkata Krishna Prasada Rao (Chennur)
98. „ Ramulaparthi Venkata Narasimharao (Manthani)
99. „ Venkat Reddy (Nalgonda).
100. „ Venkateswara Rao (Medak).
101. „ Errabelli Venkatram Narsaiah (Wardhannapet).
102. „ Venkatrama Reddy (Kamareddy).

103. Sri C. Venkatreddi (Miryalguda).
104. ,, M. N. Lakshminarasiah (Ibrahimpatnam).

మిస్టర్ స్పీకర్.—తెలంగాణా ప్రాంతములోని వివిధ నియోజక వర్గములనుండి బహుళ సంఖ్యాకులగు ప్రజలు ఎన్నుకొన్నటువంటి 105 మంది సభ్యులలో శ్రీ ధర్మభిక్షంగారు ఒక్కరుతప్ప తక్కిన 104 మంది స్త్రీలు, పురుషులు యీ పూట ప్రమాణంచేసినారు. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటామని, యీ రాజ్యాంగ విధానం అమలుచేయటములో తోడ్పడుతామని, తమను ఎన్నుకొన్న ప్రజలకు సేవచేస్తామని, యీ ఆంధ్రప్రదేశము యొక్క ముఖ్యముగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతముయొక్క సర్వతోముఖాభివృద్ధికి కృషిసల్పుతామని ప్రమాణంచేసినారు. చాలా సంతోషం. ఇది చాలా గొప్పవిషయం. మనము ఆంధ్రప్రదేశమును ఎంతో కష్టపడి క్రొత్తగా సంపాదించుకున్నాము. హిందూదేశంలో గొప్ప స్టేటుయిది. ఇక్కడ అనేకమైన నైసర్గిక సంపద లున్నాయి. కాబట్టి మనమందరము కలిసి దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయవలసియున్నది. తెలంగాణములోని వివిధ ప్రాంతములనుంచి వచ్చి, యీ రోజున ప్రమాణము తీసుకున్నటువంటి, నాపీమణులకు యితర సభ్యులకు నేను హృదయపూర్వకంగా అభినందనలు అర్పిస్తున్నాను.

## Boat Tragedy in The Godavari at Bhadrachelam

మిస్టర్ స్పీకర్.—ఈ సంతోష సమయంలోనే బహు ఘోరమైన విపత్తు ఆంధ్రదేశంలో సంభవించింది. గోదావరి నదిలో భద్రాచలంవద్ద రెండు పడవలు మునిగిపోయినందువల్ల దాదాపు 100 మంది మరణించివుండవచ్చునని వార్తవచ్చినది. దాని విషయమై మన ముఖ్యమంత్రిగారు కొన్ని సంగతులు చెబుతారు.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి).—అధ్యక్షా. విషయమంతా మీరే చెప్పారు. కాని యీ ఘోరాన్ని గురించి నేను కొద్దిగా చెబుతాను నిజంగా యీ సంతోషసమయంలో యీవిపత్తు ఆంధ్ర ప్రదేశమునకు సంభవించవలసినది గాదు. శ్రీరామనవమి ఎన్నివేల ఏండ్లగానో జరుగుచున్నదిగాని ఈలాంటి ఘోరవిపత్తు ఎప్పుడూ జరిగివుండదనుకుంటాను. కొన్నివేలమంది యాత్రికులు అక్కడకు పోవడం ప్రతి సంవత్సరం దేవునిదర్శనం చేసుకోవడం, పుణ్యాన్ని సంపాదించుకున్నామనే ఆనందంతో ఇండ్లకు పోతూ వుండడం జరుగుచున్నది. కాని దైవదర్శనముచేసి తిరిగి ఇండ్లకు పోతున్న స్త్రీలు, పిల్లలు, పురుషులు కొన్నివందల మందికి ఇలాంటి విపత్తు ఒక నిమిషంలో సంభవించినదని తెలుసుకొన్నప్పుడు ఆంధ్రదేశమంతా విచారపడినది. నిన్న ఉదయం దాదాపు 9 గంటలప్పుడు యీ విషాద సంఘటన జరిగినది. దాదాపు 40 వేల మంది యాత్రికులు 9వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటప్పుడు ఉత్సవం చూచి 2 గంటలకు వారి వారి గ్రామాలకు పోవడానికి బయలుదేరారు. ఆ దినమంతా సుఖంగానే యాత్రికులు నది దాటారు. మరుదినం ఉదయం 5–30 గంటలనుంచి పడవలు ప్రయాణం సాగించినవి. ఆ దినం కూడా ఉదయం 9 గంటల వరకు కొన్ని వేలమంది నదిని దాటారు. ఉదయం 9 గంటలప్పుడు 2 పడవల్లో ఒకదానికొకటి చేర్చి కట్టివున్నటువంటి పడవలను—నావికులు భద్రాచలం వైపుకు తీగానే అక్కడ కాచుకొని వున్నటువంటి కొన్ని వందలమంది యాత్రికులు ఆ పడవలలోనికి దూకడం, త్వరగా పోవాలని, వెంటనే ఊరికి చేరాలన్న హడావుడిలో యీ పడవలు యీ బరువును తాగగలవా, లేదా అన్న ఆలోచన లేకుండానే కొన్నివందలమంది వాటిలోకి దూకినట్లు అక్కడవున్న పోలీసువారు ఆ పడవలలోనికి దూకిన

వారిలో పురుషులనుమాత్రమే బయటకు లాగి తప్పించినట్లు ఆడవారిని మాత్రం, లాగడానికి వీలులేకనో, మరే కారణంవల్లనో, అట్లానే పడవలలో వుండనివ్వడం జరిగింది. పడవలు నదీ మధ్యకు పోయినాయి. అక్కడ నదిలో ఎక్కువ నీరులేదు, యీ నెలల్లో గోదావరి నదిలో హెచ్చు నీరువుండదు. గడచిన నెలలో ఎన్నికల సందర్భంలో నేను పోయినప్పుడు చూచినాను. చాలా కొద్దిగా నీరు ఉన్నది. నేను అదే స్థళములో గోదావరినదిని దాటాను. నీరు అంత ఎక్కువగా లేదు. ఒక నూరు గజాల వెడల్పయినా అక్కడ వుండివుండదు. గడచిన నెలలోనే అంత కొద్దిగా నీరు వుంటే యిప్పుడు మరీ తగ్గివుంటుంది. ఇప్పటికి ఆ పడవలు మునిగిన చోటులో పది అడుగుల నీరు మాత్రమేవున్నది. నది మధ్యకు పోయిన తరువాత ఆ పడవవారు పడవకు యివ్వవలసిన సుంకాన్ని గురించి యాత్రికులతో పేచీలు పెట్టుకోవడం, మనుష్యులకు యివ్వవలసిన సుంకమేగాక లగేజీకి యివ్వవలసిన సుంకమునకుగాను కొద్దిగా తగాయిదాలు పడడం వంటివేవో జరిగినట్లున్నాయి. అందులో వున్నవారిలో హెచ్చుమంది స్త్రీలు కాబట్టి యిటు ప్రక్కవారు అటు, అటు, ప్రక్కవారు యిటు గెంతులు వేయడం ద్వారా ఒక పడవ కొంచెం ఒక ప్రక్కకు పొర్లడం తోడుతనే ఆ పడవకు కట్టిపెట్టిన యింకొక పడవ తాడు తెగిపోవడంవల్ల ప్రక్కకుపోవడం జరిగింది. రెండవ పడవ ప్రక్కకు పోతూవుండడం చూచి యిందులో వున్న ఆడవాళ్లంతా సురక్షితంగా వున్నదని ఆ పడవలోకి దూకడం ప్రారంభించడంవల్ల రెండు పడవలూ ఒకే పర్యాయం మునిగిపోవడం వాటిలో వున్న 300 మంది ప్రయాణీకులు నదిలోకి పడిపోవడం జరిగింది. ఏ కొద్దిశక్తి సామర్థ్యం కలగి యీత కలిగివున్నా పాపం రక్షించడానికి వీలయిన ప్రాంతమది. కాని పడవలలో ఆడవాళ్లు హెచ్చుగా వుండడంవల్ల 300 మందిలో కొద్దిమంది మాత్రమే బయట పడగలిగారు. ఇప్పటికి మాకు చేరిన అంచనాలనుబట్టి 190 మంది చచ్చి పోయినట్లు తెలుస్తోంది. ఇంకా ఎందరు చనిపోయినారో విపులంగా విశేషించి తెలిసిన తరువాతగాని నేను స్పష్టంగా చెప్పలేను .ఇప్పటికి వచ్చినవార్తలనుబట్టి మాత్రమే 190 మంది చనిపోయినట్లు అందులో 111 మంధి ఆడవాళ్లు, 18 మంది పిల్లలు, మిగిలిన 61 మంది మగవారు, ఇంతమంది ఒకే పర్యాయం, ఒకే నిముషంలో అక్కడ మునిగిపోవడం జరిగింది. మునిగిపోతున్నవాళ్లను రక్షించడానికి ప్రయత్నంచేశారు, అక్కడ వున్నవాళ్లు పాపం. పోలీసువాళ్ళు మిగిలినవాళ్ళంతా ప్రయత్నంచేశారు. 24 మందిని మాత్రమే మునిగి తేలుతున్నవాళ్ళను రక్షించగలిగారు. వారిని కూడా వెంటనే ఆస్పత్రిలో చేరిస్తే 16 మంది మాత్రమే బ్రతికారు. మిగిలిన 8 మంది చనిపోయారు. ఇలాంటి ఘోర విపత్తు సంభవించినదని ఇవ్వాళ ఉదయమేతెలిసినది. అక్కడ వున్న ఉద్యోగస్థులను తగు చర్యలు పుచ్చుకోవలసినదిగాను వెంటనే సరైన ఏర్పాట్లు చేయడమేగాక మా మిత్రులు మంత్రి పట్టాభి రామారావుగారిని అక్కడకు పోవలసినదిగా ఏర్పాట్లుచేశాము. ఆ నియోజకవర్గ సభ్యులు కూడా బయలుదేరి వెళ్లిపోయినారు. ఏమైనా సానుభూతి కనుబరచేటంతవరకే ఉపయోగపడతాంగాని, ఇప్పుడు పోవడంవల్ల పోయిన ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులలో మాత్రంలేము. ఇంత ఎండా కాలంలో, నీళ్లు హెచ్చుగాలేని ప్రాంతంలో యింత ప్రమాదమైన విపత్తు జరగడం సంభవించింది. కారణాలు ఏమైనా చెప్పవచ్చు, పడవవాళ్లదీ తప్పుఅనవచ్చు లేదా అక్కడ కాపలావున్న పోలీసువాళ్లు యింతమందిని పోనివ్వడం తప్పనవచ్చు, కారణాలు ఎన్ని చెప్పినా యీనాడు ప్రాణాలు మాత్రం పోయినాయి, చాలా విపరీతమైన సంఘటన, విచారకరమైన సంఘటన ఇట్టి దుర్వార్త యీనాడు మనకందరకూ

అందినది. అక్కడ వున్న ఉద్యోగస్థులు చనిపోయినవారి బంధువులకు, అక్కడ వున్నవారికి తెలియజేయడం జరిగింది. శవాలను అందరూ కనుక్కొనలేకపోయినారు. 130 మంది శవాలను మాత్రమే గుర్తించగలిగారు. మిగిలిన శవాలన్నింటికి అచ్చటి ఉద్యోగస్థులే దహన సంస్కారాలు ఏర్పాటు చేశారు. బ్రతికిన వారికి యింటికి పోవడానికి కావలసిన ఏర్పాట్లు, భోజన వసతులు బట్టలు మొదలైన చేయగలిగిన ఏర్పాట్లన్నీ చేయబడ్డాయి. ఇంకా ఏమైనా హెచ్చుగా చేయవలసియుంటే, హెచ్చు డబ్బు ఖర్చుపెట్టి సదుపాయాలు కల్పించవలసియుంటే యిక కొద్ది సేపటిలో అచ్చటకు చేరే మన మంత్రి పట్టాభి రామా రావుగారు తప్పకుండా ఆ చర్యలను పుచ్చుకుంటారు. ఎన్ని చర్యలు పుచ్చుకున్నా, యీ విషాదకరమైన వార్త యీ తొలిరోజున కొత్త సభ్యులతో కళకళలాడుతూ యీ సభలో మనం కూర్చొనవలసిన యీ రోజున, ఒకరినొకరు పరిచయం చేసుకొని ఆనందించవలసిన యీ రోజున మనకు యీ దుర్వార్త అందడం, అందులో శ్రీరాముని దర్శనార్థం పోయినటువంటి యాత్రికులకు యిలాంటి ప్రమాదం సంభవించడం నిజంగా విచారించవలసిన విషయమే ఈ శాసనసభలోని మనమందరం మన విచారాన్ని తెలియజేయడంతప్ప యిపుడు చేయగలిగింది ఏమీ లేదు ప్రభుత్వం తీసుకొనవలసిన చర్యలన్నిటినీ తీసుకుంటున్నది. ఇక కారణాలు ఏమి, ఎవరిపైన తప్పులువేయాలి. అనేది నిదానంగా విచారిస్తాము. పడవవారు కంట్రాక్టరులో నది మధ్యలో సుంక వసూలుచేయడం న్యాయమా లేక యింక ఎక్కడనైనా. వసూలుచేయడం న్యాయమా ఇంతమంది పడవలలో ఎక్కవచ్చునా, అనే విషయాలు తరువాత విచారించవచ్చు. ఓవర్‌లోడ్ చేయడం జరిగిందనేది నిస్సందేహం. రెండు పడవలలో 300 మంది ఎక్కినారనడమే యిందుకు నిదర్శనం.

On the face of it it is over loading. There is absolutely no necessity for further enquiry on that aspect.

-ఇవన్నీ నిదానంగా చూచుకోవచ్చు, యీ విషాదకరమైన విచారకరమైన వార్తను సభకు అందచేస్తూ, అసువులు పోగొట్టుకొన్నవారి ఆత్మశాంతికి, వారికుటుంబాలవారికి సానుభూతి యీ సభ తరఫున అందజేయవలసినదిగా అధ్యక్షులవారైన మిమ్ములను కోరుతున్నాను.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా ఈ రోజు పిడుగులాంటి యీ వార్త వినడానికి చాలా విచారకరంగా ఉన్నది. పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారం 65 మంది మాత్రమే చనిపోయారని విన్నాము. ఇంతకుముందు వచ్చిన వార్తను బట్టి 190 మంది చనిపోయారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని తరువాత ఇంకా పదిమంది ఎక్కువ చనిపోయినట్లు (Wireless) వార్త వచ్చినట్లు హోంమంత్రిగారు చెప్పారు. కనుక మొత్తం 200 మంది చనిపోయారన్న మాట. శ్రీరామనవమి ఉత్సవ సందర్భంలో ఇటువంటి సంఘటన జరగడం ఇదే మొదటి పర్యాయం. ఈ రోజున మరణించిన వారిని గురించి మనం చేయగలిగింది వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేయడం మాత్రమే. కనుక శాసనసభా నాయకుడు చెప్పిన దానితో ఏకీభవిస్తూ మన సంతాపాన్ని తెలియజేయవలసి యుంటుంది కాని ఈ విషయంలో ఎవరిది తప్పు, ఏ విధంగా ఈ విపత్తు జరిగింది అనేది తప్పకుండా పరిశీలించాలి. ఈ విషయాన్ని విచారించుట కొరకు శ్రీ పట్టాభి రామారావుగారు అక్కడికి వెళ్ళారని తెలుస్తున్నది. వారు 2, 3 రోజులలో రావచ్చును. వారు వచ్చిన తరువాత, ఈ విషయాన్ని ఈ శాసనసభలో చర్చించవలసి యుంటుంది. మన

రూల్సు ప్రకారం ఇటువంటి వాటిని రెండుగంటల సేపు చర్చించడానికి అవకాశం వుంది. ఇటువంటి సంఘటనలు జరగటం ఇదే మొదటి పర్యాయంకాదు. ఇదివరకు చాలా పర్యాయములు ఈ విధంగాజరిగినది. అందుచేత ఈ విషయంలో లోతు పాతులకు వెళ్ళి దీనిని సమగ్రంగా చర్చించడానికి గాను అవకాశము కల్పించేందుకు ప్రభుత్వము, మీరు కూడ పూనుకోవలెనని కోరుతూ ఈ విధంగా 200 మంది ప్రాణాలు కోల్పోయినటువంటి సంఘటన జరిగినందుకు మా పార్టీ తరఫునకూడ మాయొక్క సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజు (వదమలపేట):—అధ్యక్షా, నేటి దినము పత్రికలలో ఈ వార్తను చూచినప్పుడు మన ఆంధ్ర దేశములో ఉన్నటువంటి యావన్మంది కూడ చాలా దుఃఖపడి యుంటారని నేను అప్పుడే అనుకున్నాను. ఇటువంటి విపత్తులు అప్పుడప్పుడు కృష్ణాలో గాని గోదావరిలో గాని జరుగుతున్నట్లు మనము వింటూ వున్నాము. కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని సమగ్రంగా విచారించి ఇకముందు ఇటువంటి విషాద సంఘటనలు జరగకుండా ఉండేదానికి తగునైన పడవలు, తగునైన రక్షణఏర్పాట్లు చేయవలసి యుంటుంది. ఇటు వంటి ప్రమాదాలు ఇకముందు జరుగ కుండా ప్రభుత్వము ప్రయత్నం చేస్తారని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. అది సమంజసమైన విషయమే. ఆ ప్రకారంగా ప్రయత్నం చేస్తారని, అంతే కాకుండా, ఇటువంటి కష్టాలకు పాత్రైన వారికి తగిన సహాయము కూడా చేస్తారని విశ్వసిస్తూ మా పార్టీ తరఫున హృదయపూర్వకపు సంతాపం తెలియ జేస్తున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్) :—అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినటువంటి విషయం ఈ దినం ప్రొద్దున పత్రికలలో కూడా చూచాము. ఇది చాలా ఘోరమైనటువంటి విషయము. దాదాపు 200 మంది పెద్ద కారణాలేమీ లేకుండానే ప్రాణాలను కోల్పోవడమనేది చాలా విచారకరమైనటువంటి విషయము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు దీనికి కారణాలు కూడా వున్నాయి, దీనిని గురించి విచారణ జరిగిన తరువాత ఆ నివేదికను శాసనసభలో పెడతామని చెప్పారు. ఇప్పుడు మనము చేయగలిగింది, ఇంతకుముందు మాట్లాడినటువంటి పెద్దలు చెప్పినట్లు, వారి కుటుంబాలకు మన సంతాపాన్ని తెలియజేసి వారికి మనశ్శాంతి కలిగేటట్లు దేవుని ప్రార్థించడం తప్ప మరేమీ లేదు. కనుక శాసనసభ నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయముతో ఏకీభవిస్తూ వారి మనశ్శాంతికి మనం చేయవలసినది చేయగలుగు తామని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మిక్కిలి అసాధరణమైనటువంటి, మిక్కిలి ఘోరమైనటువంటి విపత్తు యాత్రికులకు కలిగింది. నేను మొట్టమొదట పత్రికలలో చదివి వందమంది చనిపోయారని చెప్పాను. కాని తరువాత ముఖ్యమంత్రిగారికి వచ్చిన వార్తను బట్టి 200 మంది చనిపోయారని తెలిసింది. ఇంకా ఎక్కువ మందికూడా చనిపోయి వుండవచ్చునేమో, ఇక ముందు వచ్చే వార్తలను బట్టి గాని సరిగా తెలియదు. స్త్రీలు, బాలురు, పురుషులు చాలామంది చనిపోయారు. ఈ వార్త తెలియగానే మంత్రి పట్టాభి రామారావుగారిని అక్కడి శాసనసభ్యురాలైన వాణి రమణారావుగారిని ఆ స్థలానికి విచారించి తగినటువంటి ఏర్పాట్లు చేయించవలసిందని ముఖ్యమంత్రిగారు పంపారు. చాలామంచిది. ఈ విషయంలో తప్పకుండా దర్యాప్తు చేసి, తప్పచేసినటువంటి వారికి శిక్షలు విధించి మరణించినవారి కుటుంబాలకు తగినటువంటి సహాయంచేసి ఇటువంటి సంఘటనలు ఇకముందు జరగకుండా చేస్తామని ముఖ్యమంత్రిగారు. సెలవిచ్చారు.

ఇటువంటి మిక్కిలి ఘోరమైనటువంటి విపత్తు జరిగినందుకు మన దుఃఖాన్ని తెలియ బరుస్తూ, ఆ మరణించినటువంటి వారి ఆత్మలకు శాంతి కలుగవలెనని కోరుతూ, వారి కుటుంబాలకు మన సానుభూతిని తెలియ బరుస్తున్నామని మనమందరము ఒక సారి లేచి ఒక నిమిషము మౌనముగా వుండవలెనని కోరుతున్నాను.

[One minute silence was observed, all the members standing in their places.]

మిస్టర్ స్పీకర్ :—యిప్పుడు సభ రేపు మధ్యాహ్నం మూడు గంటలదాకా వాయిదా వేయబడింది.

*The House then adjourned till Three of the Clock on Friday, the* 12*th April* 1957.